

హాస్టళ్లపై అధికారుల పర్యవేక్షణ ఉండాలి

మహబూబ్ నగర్ : హాస్టల్ పై అధికారుల పర్యవేక్షణ ఉండాలని జడ్పీటీసీ శశికళ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ సీఈఓ ఛాంబర్ లో ఆరవ స్థాయి సంఘం(సాంఘిక సంక్షేమం) సమావేశంలో మిడ్జిల్ జడ్పీటీసీ శశికళ తో కలిసి సమీక్షించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వసతి గృహాలలో అధికారుల పర్యవేక్షణ ఉండాలని, హాస్టల్లో తాగునీరు టాయిలెట్స్ , శానిటేషన్ పరిశీలించాలని, హాస్టళ్లలో విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు గాను డాక్టర్స్ విజిట్ ఉండాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలు గ్రూప్స్ కు ప్రిపేర్ అయ్యేవారు స్టడీ సర్కిల్ ఉపయోగించుకోవాలన్నారు. మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్యకు 20 లక్షల సహాయం అందిస్తున్నదని తెలిపారు. టైలరింగ్ నేర్చుకున్న నిరుపేద మైనార్టీ మహిళలకు ప్రభుత్వం కుట్టు మిషన్లు అందిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 ఆదివారం 16 జులై 2023

నేడు బౌద్ధ గురువు డాక్టర్ నాగ రాజన్ రాక

నవతెలంగాణ- హన్వాడ

బౌద్ధ గురువు డాక్టర్ నాగరాజన్ మహబూబ్నగర్ పట్టణంలోని బుద్ధ విహార్ స్టేషన్ రోడ్డు కు ఉదయం 10 గంటలకు రానున్నారని బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఉపాధ్యక్షులు పతేపురం బాలకృష్ణయ్య సహకార దర్శి ఫతేపురం వెంకటయ్య బిఎస్ఐ నాయకులు వెంకటేష్ జంబులయ్య ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం బుద్ధవనం పంచశీల అస్తంగా మార్గ ప్రార్థన ఉంటుందని అనంతరం బౌద్ధ సమ్మేళనం బుద్ధ భారత నిర్మాణంలో భాగంగా చేయవలసిన విధివిధానాలను చర్చాగోష్టి అభిప్రాయ సేకరణ ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమానికి బౌద్ధులు అంబేద్కర్ రిస్టులు బౌద్ధ అభిమానులు కుటుంబ సమేతంగా హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

సీపీఎస్‌తో..

చీకట్లో ఉద్యోగుల కుటుంబాలు

- దినదిన గండంగా ఉద్యోగ భద్రత
- ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందకు సిద్ధం
- 16 నుంచి పాతపెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

రెండు దశాబ్దాలుగా ఉద్యోగులను పారిశ్రామిక వేత్తలకు పెట్టుబడిదారులుగా మార్చి ఉద్యోగుల వృద్ధాప్య భవిష్యత్తును పెట్టుబడిదారి, దళారి చేతిలో పెట్టినట్లు ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఉద్యోగుల మెడకు ఉరితాడు లాంటి సీపీఎస్ విధానం 2004లో అప్పటి ఎన్డీఏ ప్రభుత్వం పిఎఫ్ఆర్డిఏ ఆర్డినెన్స్ చట్టం రూపం దాల్చింది. పెన్షన్ ఫండ్‌లో పెట్టుబడి అంటే కడలి అలల మీద నడకలా తయారయ్యింది. ఉద్యోగుల జీవితాలు పేకమేడలా ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మొత్తానికి ఉద్యోగం గ్యారెంటీ లేని అంచనా వ్యాపారంగా తయారయ్యింది. కొత్తపెన్షన్ విషపు బీజాన్ని కూకటి వేళ్లతో పెకిలించి పాత పెన్షన్ సాధనకు సిద్ధమైంది.

- తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధం..

సీపీఎస్ రద్దు కోసం దశాబ్ద కాలం నుంచి విన్నపాలకే పరిమితమైన ఉద్యోగులు " అభీ నహీతో కభీ నహీ" నినాదంతో ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టి జీ.ఓ.నెం.60 ద్వారా గ్రాట్యూటీ, జీ.ఓ.నెం.58 ద్వారా చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు ఫ్యామిలీ పెన్షన్ సాధించుకున్నారు. ఆందోళలో భాగంగానే ఈనెల 16 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రభుత్వంతో యుద్ధానికి సిద్ధమవుతున్నారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్గిన పాత పెన్షన్ కల్పించే వరకు పోరాటం విశ్రమించొద్దనే ఏకైక లక్ష్యంతో గాంధేయ మార్గంలో సాగే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎస్ ఉద్యోగులు (ఫైల్ ఫోటో)

కొత్త పెన్షన్ ఎత్తివేసి పాతపెన్షన్ సాధనకు రాష్ట్ర వ్యాప్తంగా సీపీఎస్ బాధిత ఉద్యోగులు సిద్ధమయ్యారు. ఎందుకు జోగులాంబ గద్వాల నుండే శంఖారావం పూరేంచేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు.ఎందుకు ఈనెల 16 నుంచి పాతపెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర చేపట్టేందుకు సీపీఎస్ బాధిత ఉద్యోగులను సిద్ధం చేస్తున్నారు.

గ్యారెంటీలేని వ్యాపారంగా తయారయ్యింది



ఉద్యోగుల జీవితాలు గ్యారెంటీలేనీ వ్యాపారంగా తయారయ్యింది. ఉద్యోగుల జీవితాలు ఎప్పుడు కూలు తుందో తెలియని పేకమేడలా తయారయ్యాయి. ప్రభుత్వం స్పందించి ఉద్యోగులకు న్యాయం చేయాలి. ఉద్యోగులను పారిశ్రామికవేత్తలకు పెట్టుబడిదారులుగా మార్చడం ప్రభుత్వానికి తగదు.

పాల్వాయి లక్ష్మీనారాయణ, సీపీఎస్ ఉద్యోగి

పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు



పెన్షన్ అనేది బిక్ష కాదు అది ఉద్యోగుల హక్కు. 2004లో అప్పటి ఎన్డీఏ ప్రభుత్వం సీపీఎస్‌ను తీసు కొచ్చి ఉద్యోగుల జీవితాలను నాశనం చేసింది. ఉద్యోగులు పోరాటం చేసి కొన్ని రాష్ట్రాల్లో పాత పెన్షన్‌ను సాధించు కున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి.

విష్ణు, టిఎస్‌సిపిఎస్ఈయు, రాష్ట్ర నాయకులు

సాధారణ ఎన్నికల కంటే ముందే సీపీఎస్ రద్దుచేయాలి



ఎన్నో సంక్షేమ పథకాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని లక్ష 72వేల సీపీఎస్ ఉద్యోగుల సామాజిక భద్రత గుర్తించి సాధారణ ఎన్నికల కంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో సీపీఎస్ రద్దు చేసి దేశంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలి. ఉద్యోగులు కూడా "అభీ నహీతో కభీ నహీ" అనే నినాదంతో శంఖారావం పూరించాలి.

నాగరాజు, టిఎస్‌సిపిఎస్ఈయు, జిల్లా అధ్యక్షులు

సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ... మహబూబ్ నగర్

టీఎస్ సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో ఈ మహబూబ్ నగర్ కలెక్టరేట్ లోని వివిధ డిపార్మెంట్లలో ఉద్యోగులతో కలిసి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రపోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా టి.యస్.సి.పిఎస్ఈయు జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి మాట్లాడుతూ పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా టి.యస్.సి.పి.ఎస్.ఇ.యు. రాష్ట్ర అధ్యక్షులు గౌ.శ్రీ.స్థితప్రజ్ఞ గారి ఆధ్వర్యంలో ఈనెల 16న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నుండి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ప్రారంభమయి రాష్ట్రంలోని 33 జిల్లాలను కలుపుతూ మహబూబ్ నగర్ జిల్లాలోకి జూలై 30న ప్రవేశిస్తుందని అదేవిధంగా యాదాద్రి లో జూలై 31 న ముగుస్తుందని ఈ రథయాత్ర లో ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పాత పెన్షన్ సాధించుకోవాలని తెలిపారు. సిపిఎస్ రద్దు అనేది ఉద్యమం ద్వారానే ఫలిస్తుందని అందుకే ఆగస్టు 12న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కూడా టీఎస్ సీపీఎస్ఈ యు పిలుపునిచ్చిందని అన్ని సంఘాలు కూడా సంపూర్ణ మద్దతు ఇస్తున్నందున వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాఘవేంద్ర జిల్లా నాయకులుకృష్ణ కుమార్ గౌడ్, గోవర్ధన చారి ,కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

లాంగ్ పెండింగ్ కేసులు పూర్తి చేయండి : ఎస్పీ



మహబూబ్ నగర్ : జిల్లాలో లాంగ్ పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్గ్రేవ్ కిట్టి కేసులను తెలుసుకొని వరగతిన పూర్తి చేయాలని జిల్లా ఎస్పీకే నరసింహ పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ సిబ్బందికి నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ పి గారు మాట్లాడుతు లాంగ్ పెండింగ్ లో వున్న గ్రేవ్, నాన్ గ్రావ్ మరియు పీటీ కేసులగురించి తెలుసుకోని వాటిని త్వరితగతిన పూర్తిచేయమని అధికారులకు ఆదేశాలిచారు. రోడ్డు ప్రమాదంలో చాలా జరుగుతున్నాయి, ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి త్వరిత గతిన నివారణ చర్యలు చేపట్టామన్నారు. మీ యొక్క పోలీస్ స్టేషన్ పరిధి నందు వున్న ప్రతి గ్రామాన్ని సందర్శించి, గ్రామ సర్పంచిలు మరియు గ్రామ పెద్దలతో సమావేశామై సీసీ కెమరాలు అమర్చు కోవాలని, అమర్చుకుంటే వాటివల్ల లాభాలాలను తెలియజేసి ప్రజలందరికి అవగాహన కల్పించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ నందు వచ్చిన దరఖాస్తుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి త్వరగా న్యాయం జరిగేటట్లుచూడాలన్నారు. వర్షాకాలం కావున వాగులలో చెరువుల దగ్గర నీరు ప్రవహిస్తున్నపుడు తగు జాగ్రత్తలు తీసుకోమన్నారు.మీ యొక్క పోలీస్ స్టేషన్ పరిధి నందు ప్రజలందరికీ సైబర్ క్రైమ్ నేరాల గురించి అవగాహన కల్పించమని చెప్పారు. గత నెలకుగాను జిల్లాలో వివిధ వర్టికల్ నందు ఉత్తమ ప్రతిభ కనపరచిన సిబ్బందికి రివార్డ్స్ అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రాములు, డి.ఎస్.పిలు మహేష్, రమణారెడ్డి, 1టౌన్ ఎస్ఐ సైదయ్య, 2 టౌన్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, మహబూబ్‌నగర్ రూరల్ సిఐ స్వామి , జడ్చర్ల టౌన్ ఎస్ఐ రమేష్ బాబు, భూత్పూర్ రజితా రెడ్డి, మహిళా ఎస్ఐ చంద్రశేఖర్, రిజర్వ్ ఎస్ఐలు పాల్గొన్నారు.

దమ్ముంటే కరెంటు నీటిపై చర్చకు రండి

- టిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరిన నాగం
- తెలంగాణ హక్కులు అంచెందుకే బి.ఆర్.ఎస్ గా మార్పు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీపై గగ్గోలు పెడుతున్న టిఆర్ఎస్ నాయకులు దమ్ముంటే ఏ సబ్‌స్టేషన్ వద్దకైనా నీటి కరెంటు సరఫరా పై చర్చకు రావాలని మాజీ ఎమ్మెల్యే నాగం జనార్ధన్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరారు. శనివారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కడ ఏ సభలలో మూడు గంటల కరెంటు సరిపోతుందని చెప్పలేదని ఆయన అన్నారు. రైతులకు అవసరమైన నాణ్యమైన విద్యుత్తు ఇవ్వాలని మాత్రమే చెప్పారని టిఆర్ఎస్ నాయకులు మాటలు వక్రీకరిస్తూ గగ్గోలు పెడుతున్నారని వారు అన్నారు. మీకు శాతనైతే చర్చకు రండి స్టెప్ స్టేషన్ లో ఉన్న లాంగ్ బుక్కులను ముందు పెట్టుకొని బహిరంగ చర్చిద్దాం అని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి నీటిపారుదల ఎత్తిపోతల ప్రాజెక్టు శాతగాని ఈ దద్దమ్మలు తాగునీటి ప్రాజెక్టుగా మార్చారని వారు ఆరోపించారు. జాతీయ ట్రిబ్యునల్ కోర్టులో అడుక్కొని పిటిషన్ వేయడం ఈ ప్రాంతానికి అన్యాయం చేయడం కాదా అని వారు ప్రశ్నించారు. ఆంధ్ర వాళ్లతో కుమ్మక్కై కృష్ణానది నీటిని అక్రమంగా తోడుకొని పోతున్న ఎందుకు అడ్డుకోవడం లేదని వారు ప్రశ్నించారు మీ పాలనలో ఎన్ని సబ్ స్టేషన్ కట్టారు ఎన్ని రిజర్వ్ వారు నిర్మించారు చెప్పాలని వారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లకు ఉచిత కరెంటును ఎందుకు కట్ చేశారని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్తుకు పేటెంట్ హక్కు అని వచ్చే పార్టీ పాలనలో రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి ,అనిత ,లక్ష్మణ్ యాదవ్ ,సిరాజ్ ,కాద్రి బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం రాలేదు. ప్రజల సమస్యలు తెలుసుకోవటమే.

- జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి అనిరుద్ రెడ్డి.



నవతెలంగాణ- బాలానగర్

తెలంగాణ టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలు విసిగిపోయారని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు డబల్ బెడ్ రూములు ఇవ్వకపోవడం. పెన్షన్లు సమకూర్చకపోవడం .అండర్ డ్రైనేజీ పనులు చేయించకపోవడంతో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వం పైన విసుకు చెందారని జడ్చర్ల కాంగ్రెస్ అభ్యర్థి అనిరుద్ రెడ్డి అన్నారు. రెండవ రోజు బాలానగర్ మండల పరిధిలోని ప్రజాహిత పాదయాత్రలో భాగంగా శనివారం మోతీగనాపూర్. నందారం. కుషాయిగూడ. పంచాంగుల గడ్డ తండా. జాలిగడ్డ తండాలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం పేరుకు చెప్పుకోవడమే తప్ప పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు. పేద ప్రజలకు డబల్ బెడ్ రూములు ఇవ్వకపోవడం అండర్ డ్రైనేజీ పనులు సక్రమంగా చేయకపోవడం పంచాయతీ కార్మికులను పట్టించుకోకపోవడం పెన్షన్లను సక్రమంగా పంపిణీ చేయకపోవడం గ్రామాలలో అనేక సమస్యలు పేరుకుపోయాయని ఆయన అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇచ్చిన ఇళ్లే ఉన్నాయని పల్లె పల్లెకు రోడ్లు వేసిన ఉన్నాయని ఆయన తీయబడ్డారు మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్ 4000రూపాయలు పెంచుతామని గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు చేస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా షాద్నగర్ డిపో నుండి బాలనగర్. రాజాపూర్ మండలాలకు ఆర్టీసీ బస్సులను నడిపించేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు. మా ప్రభుత్వం వస్తే పాఠశాల విద్యార్థులకు అందరికీ ఉచిత బస్సు పాస్ఇప్పిచ్చే ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. ఆయన వెంట వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు సర్పంచులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు . ఈ ప్రజాయిత పాదయాత్ర కార్యక్రమం బాలానగర్. రాజాపూర్ .జడ్చర్ల. మిడ్జిల్. ఊరుకొండ పేట గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని సమస్యలను తెలుసుకున్న తర్వాత నివేదికను గాంధీభవన్ కు పంపుతానని ఆయన అన్నారు.



30 ఏళ్లుగా బైపాస్ పేరిట టైంపాస్ చేసిన పాలకులు

- 23న ట్యాంక్ బండ్ వద్ద మెగా డ్రోన్ షో
- నెల రోజుల్లో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి
- బైపాస్ సెంట్రల్ లైటింగ్ పనుల భూమిపూజ చేసిన మంత్రి డా వి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

30 ఏళ్లుగా బైపాస్ పేరిట గత పాలకులు టైంపాస్ చేశారని తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం, ఆశీస్సులతో పట్టణ వాసుల కలను నెరవేర్చామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎదిర చౌరస్తాలో రూ.1.76 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన బైపాస్ రోడ్డు సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి భూమి పూజ చేశారు. పనులను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు... బైపాస్ రోడ్డు అనేది స్థానికుల కల అని ఆ కలను నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని చెప్పారు. ఇప్పుడు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం వల్ల బైపాస్ రోడ్డుకు మరింత కల వస్తుందన్నారు. నెల రోజుల్లో సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ మరియు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం జడ్చర్ల నుంచి, భూత్పూర్ నుంచి మహబూబ్ నగర్ చేరుకునేందుకు ఫోర్ లేన్ రోడ్లు అందుబాటులో ఉన్నాయని... త్వరలో దివిటిపల్లి నుంచి ఐటీ టవర్ మీదుగా బైపాస్ ద్వారా పట్టణాన్ని చేరుకునేందుకు మరో లేన్ రోడ్డు అందుబాటులోకి వస్తుందన్నారు. ఐటి మరియు ఇండస్ట్రియల్ కారిడార్ ను బైపాస్ తో కనెక్ట్ చేస్తామన్నారు. ప్రస్తుతం బైపాస్ రోడ్డుకు కొనసాగింపుగా క్రిస్టియన్ పల్లి నుంచి పాలమూరు యూనివర్సిటీ మీదుగా చిన్నదర్పల్లి వరకు మరో బైపాస్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయని మంత్రి తెలిపారు. సెంట్రల్ లైటింగ్ తో సహా ప్రస్తుత బైపాస్ రోడ్డుకు ఇరువైపుల ఫుట్పాత్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. దీంతో జిల్లా కేంద్రంలో అన్ని వైపులా విశాలమైన రోడ్లు అందుబాటులోకి వచ్చి ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందిందుకు అవకాశం ఏర్పడిందన్నారు. పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధిగా సాగుతున్నదని ప్రజలంతా అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో గతంలో అంతర్జాతీయ స్థాయి కైట్ ఫెస్టివల్ నిర్వహించామని... ఇప్పుడు అంతకంటే గొప్పగా ట్యాంక్ బండ్ వద్ద ఈనెల 23వ తేదీన సాయంత్రం 7 గంటలకు... 450 డ్రోన్లతో మెగా డ్రోన్ షో ఏర్పాటు చేసినట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఈ డ్రోన్ షో కోసం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో సింగపూర్, అమెరికా దేశాల్లో ఇలాంటి డ్రోన్ షో నిర్వహించారని ఇటీవలే సచివాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూడా అద్భుతమైన డ్రోన్ షో ద్వారా చూపరులను కట్టిపడేసేలా డ్రోన్ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. పట్టణ ప్రజలంతా తరలివచ్చి అద్భుతమైన ఈ డ్రోన్ షో తిలకించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని వివిధ పర్యాటక క్షేత్రాలు, ముఖ్యమైన ప్రదేశాలను డ్రోన్ షో లైటింగ్ ద్వారా వీక్షించవచ్చున్నారు. మహబూబ్ నగర్ డ్రోన్ షో తర్వాత మిగతా 9 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లోనూ ఈ ప్రదర్శన ఉండనుందని మంత్రి వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, డిసిసిబి ఇన్చార్జి చైర్మన్ కే వెంకటయ్య, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, కలెక్టర్ జి.రవినాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన



మహబూబ్ నగర్ : స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని స్కూలు స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఘటన అన్నారు. శనివారం టీటీడీ కళ్యాణ మండపం ముందు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా స్కూల్ స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్షలో 20వ రోజు చేరుకున్నాయి ఈ దీక్షలో స్కూల్ సీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి ఘటన వనపర్తి జిల్లా అధ్యక్షులు బాల గౌడ్ మాట్లాడారు స్కూల్ స్వీపర్ల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు 20 రోజులుగా స్కూల్ స్వీపర్లు రిలే దీక్షలు చేస్తున్నరాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా చోద్యం చూస్తుందని వారు ఆరోపించారుస్కూల్ స్వీపర్లు 1623 రూపాయలు 4000 రూపాయలు ఇస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకున్నది ఆంధ్ర రాష్ట్రంలో స్కూల్ స్వీపర్లకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ము తెలంగాణ వచ్చిన తర్వాత బతుకులు బాగుపడతాయని ప్రభుత్వం పైన ఎన్నో ఆశలు పెట్టుకున్న ఇప్పటివరకు ఫలించలేదు సంబంధిత మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు మహబూబ్నగర్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గారు స్కూల్ సీఫల సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తామని అనేక దఫాలుగా హామీలు ఇచ్చారు చాలాసార్లు వినతిపత్రం ఇచ్చినప్పుడు వెంటనే పరిష్కారం చేస్తా చేస్తామని ప్రభుత్వ పరిధిలోఉంది మీ సమస్య పరిష్కారం కాకుంటే తెలంగాణ వచ్చి కూడా స్వీపర్ల సమస్య పరిష్కారం కాలేదని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని వారన్నారువిమర్శించారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న సీపర్లు స్కూల్ సీపర్లకి కనీస వేతనం 27 వేల రూపాయలు 60 సంవత్సరాలు నిండిన సూపర్ కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 15 లక్షలు మరణించిన వారి స్థానంలో వారి వారసురులకు ఎలాంటి చెరువులు లేకుండా ఉద్యోగం ఇచ్చేదాకా సూపర్ లందరూ రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి చెంద్రాయుడు భూత్పూర్ మండల నాయకులు బాలరాజు మన్యం మల్లయ్య వెంకటయ్య జిల్లా కార్యదర్శి బాల నాగయ్య చిన్నమ్మ జయమ్మ అలివేలు సుశీల చిన్నమ్మ వెంకటయ్య ఆంజనేయులు యాదగిరి గౌడ్ బాలకృష్ణ రామేశ్వరమ్మ పాల్గొన్నారు.

' మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి'



నవతెలంగాణ - హన్వాడ

గ్రామపంచాయతీ కార్మికుల కు మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పర్మినెంట్ చేయాలని మండల కమిటీ అధ్యక్షులు చెన్నయ్య ప్రధాన కార్యదర్శి బాలకృష్ణయ్య తెలిపారు.మండల ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో కార్మికుల జీతభత్యాలు కనీస వేతనాల చట్టం ప్రకారం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు రిటర్మెంట్ అయిన వారికి ఐదు లక్షల బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రమాద బీమా కల్పించాలని ఈఎస్ఐ సదుపాయం కల్పించాలని అన్నారు పారిశుద్ధ్య కార్మికులలో బిల్ కలెక్టర్లు కారోబర్లు కార్మికులు ఉన్నారని వారందరికీ పనిని బట్టి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు పది రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సమంజసం కాదని అన్నారు గ్రామ పంచాయతీలలో చెత్త సేకరణ కోసం ప్రైవేట్ వ్యక్తులను పెట్టి సత్త సేకరించడం సమంజసం కాదని మండిపడ్డారు ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ వచ్చేవరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో 35 మంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు



బాలానగర్ : గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని పది రోజుల పాటు సమ్మె జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం గానీ అధికారులు గానీ పట్టించుకోకపోవడం విడ్డురంగా ఉందన్నారు. సమస్యను పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగుతుందన్నారు. పంచాయతీ కార్మికులు కారోబార్ ఎండి అత్తరు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

శిఖం భూమిని ఆక్రమించి వెంచర్ నిర్మాణం...?

- హద్దులు ఆక్రమించుకున్నారని టీచర్లు ఆరోపణ.

నవతెలంగాణ -అచ్చంపేట

పట్టణం రోజు రోజుకు విస్తరిస్తుంది. భూములకు రెక్కలు వస్తున్నాయి. బహిరంగ మార్కెట్లో గజం భూమికి మంచి డిమాండ్ ఉంది. దీనిని ఆసరాగా చేసుకున్న కొందరు స్థిరాస్తి వ్యాపారులు శిఖం భూముల పైన, ఇతర హద్దుల భూములపై కన్నేసి ఆక్రమించుకొని వెంచర్ చేసి ప్లాట్లు చేసివిక్రయిస్తున్నారు. ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. పట్టణంలోని సర్వే నెంబర్ 34/అ, ఈలో 3. ఎకరాల21 గుంటల భూమిని యుటిఎఫ్ టీచర్స్ 1982లో కొనుగోలు చేశారు. అప్పటి గ్రామ పంచాయతీ అనుమతి తీసుకుని ప్లాట్లు చేసి టీచర్లు కేటాయించుకున్నారు. వాటికి సంబంధించిన హద్దులను కొందరు స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించుకొని వెంచర్ చేస్తున్నారని యుటిఎఫ్ టీచర్లు గత నెల 15న మున్సిపల్ కమిషనర్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కానీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. స్థిరాస్తి వ్యాపారులు వెంచర్ చేసి శ్రీనివాస కాలనీ పేరుతో ప్లాట్లు విక్రయిస్తున్నారు. అదేవిధంగా పక్కనే ఉన్న నీటి కుంట శిఖం భూమినీ ఆక్రమించుకున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.. కుంటకు సంబంధించిన శిఖం భూమి ఎన్ని ఎకరాలు ఉంది...! గుర్తించి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. విలువైన ప్రభుత్వ స్థలాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వ అధికారుల పైన ఉంది. కానీ ఇంత బహిర్గతంగా లక్షలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను స్థిరాస్తి వ్యాపారులు ఆక్రమించుకుంటే అధికారులు ఏం చేస్తున్నారని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, యుటిఎఫ్ టీచర్లు డిమాండ్ చేస్తున్నారు.



మెగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా

జోగులాంబ గద్వాల : గద్వాల నియోజకవర్గంలోని యువత కు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ లు ఇప్పిస్తున్నట్లు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు నియోజకవర్గానికి చెందిన యువతీ యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గద్వాల నియోజకవర్గంలో 18 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ డ్రైవింగ్ లైసెన్స్ పొందే విధంగా తన సొంత ఖర్చులతో ఎమ్మెల్యే ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 16 నుండి 21 వరకు ఉదయం 9: 30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం అభ్యర్థులు ఆధార్ కార్డు,రెండు ఫోటోలు, బర్త్ సర్టిఫికెట్ లేదా టెన్త్ మెమో తీసుకొని రావాలని పిలుపునిచ్చారు. గద్వాల నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.

నైపుణ్యత ఉంటేనే విద్యార్థులకు భవిష్యత్తు

పెద్దమందడి : నైపుణ్యతలో మెరుగ్గా ఉంటేనే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుందని పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలోని ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య అన్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి, షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక క్రింద కళాశాలలో శనివారం నిలువు తోటల పెంపకం గురించి విద్యార్థులకు రోజు శిక్షణ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న పారిశ్రామికీకరణ, పట్టణాల నేపథ్యంలో భూమి కొరత ఏర్పడనుందని, ఈ రంగంలో శిక్షణ పొందిన మానవ వనరులకు మేలైన భవిష్యత్తు ఉంటుందన్నారు. జీఎంఆర్ కంపెనీ ఏజీఎం విద్యార్థులకు ఆన్‌లైన్‌లో నిలువు తోటలు ఎలా రూపొందించాలి, ఏ విధంగా ఉపయోగ పడతాయని పూర్తి సమాచారాన్ని అందించారు. ఐకేఐజీఏఐ కంపెనీ ఎండీ ఎస్‌కే.ఉమర్ ముకీద్ విద్యార్థులకు హైదరాబాద్ నిలువుతోటల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విభాగం ఇన్‌చార్జ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ టి.నవ్యశ్వేత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.గౌతమి, బేబి రాణి, విద్యార్థులు పాల్గొనారు.



మానవత్వం చాటిన ఆలయ కమిటీ సభ్యులు

పెబ్బేరు : పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కిష్టారెడ్డిపేటకు చెందిన ఎలమర్తి ఆంజనేయులు(33) అనారోగ్య కారణంగా చనిపోయారు. ఇతనిపై ఆధారపడి భార్య, ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు జీవనం సాగించేవారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో వారి జీవితం కూడా దుర్భరంగా మారింది. కిష్టారెడ్డిపేట వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు మంచి ఆలోచనతో ఆ కుటుంబానికి రెండున్నర క్వింటాళ్ల బియ్యం శనివారం అందచేశారు. సహాయానికి ఆంజనేయులు భార్య సంతోషం వ్యక్తం చేస్తూ కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారితో పాటు కమిటీ అధ్యక్షులు బోలెద్దుల రాముడు, ప్రధానకార్యదర్శి నాగరాములు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన జీపీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి

- లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలి
- దశాబ్ది సంపద వనాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్ల పనులలో వేగం పెంచాలి
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవ తెలంగాణ -వనపర్తి

నూతన గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, డీపీఓలు, డీఆర్‌డీఓలతో పంచాయితీరాజ్ కమిషనర్ హనుమంతరావు, స్పెషల్ కమిషనర్ ప్రసాద్‌లతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తి కావాలనీ, పంచాయతీరాజ్ డీఈలు, ఏఈలతో దీనిపై ఎప్పటికప్పుడు ఆదనపు కలెక్టర్ లోకల్ బాడీలు సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. హరితహారంలో లక్ష్యాలకనుగునంగా గ్రామాల్లో మొక్కలు విరివిగా నాటాలని, దశాబ్ది సంపద వనాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్ల పనులలో వేగం పెంచాలన్నారు. నిర్ణీత లక్ష్యాలను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలన్నారు. ఇందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి, కిందిస్థాయి అధికారులు, ఉద్యోగులను వేగిరపరచాలనీ సూచించారు. ముఖ్యమంత్రి నేతృత్వంలో ప్రభుత్వం అన్ని గ్రామాలను కడిగిన ముత్యంలా చేశారన్నారు. వారి ఆలోచనలకి అనుగుణంగా రాష్ట్రంలో 12,769 గ్రామ పంచాయితీలలో 6,544 గ్రామ పంచాయితీలకి భవనాలు ఉన్నాయన్నారు. మిగితా 6,225 గ్రామ పంచాయితీలలో నిధులు మంజూరు చేసి నూతనంగా నిర్మిస్తున్న 3,622 గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. హరితహారంలో భాగంగా పంచాయితీ రాజ్ శాఖకు 6.7 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం ఇవ్వగా, ఇప్పటి వరకు 2.25 కోట్ల మొక్కలు నాటినట్లు మంత్రి తెలిపారు. మిగితా మొక్కలను సైతం త్వరగా నాటాలని వీడియో కాన్ఫరెన్స్ అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్ శాఖకు కేటాయించిన భూముల్లో కాలువలు, వారి అవసరానికి పోనూ మిగిలిన భూమిలో ఎవరు కబ్జా చేయకుడా వాటిలో దశాబ్ది సంపద వనాలు ఏర్పాటు చేయాలని, హార్టికల్చర్ ప్లాంటేషన్ సైతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, ఈఈ పంచాయతీ రాజ్ మల్లయ్య, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, డీపీఓ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కూరగాయల ధరలు తగ్గించాలి : ఐద్వా

వనపర్తి : రాష్ట్రంలో రోజు రోజుకూ పెరుగుతున్న కూరగాయల ధరలు తగ్గించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శనివారం కూరగాయలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.లక్ష్మీ మాట్లాడుతూ టమాట కేజీ-150, పచ్చిమిర్చి-160, ఆలుగడ్డ, దొండకాయ, బెండకాయ, ఇతర కూరగాయలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడం వల్ల వినియోగదారులు కొనితినలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల, రేణుక, జిల్లా ఉపాధ్యక్షులు కవిత, పీఎస్‌ఎం జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు, నాయకురాలు శ్యామల, ఎస్.లక్ష్మి, సుగుణమ్మ, వెంకటమ్మ, కృష్ణమ్మ పాల్గొన్నారు.

నాగపూర్ నుంచి గన్యాగులకు బీటీ రోడ్డు

రేవల్లి : నాగపూర్ గ్రామంలో బీట్ రోడ్డు సాంక్షన్ మంగళి చంద్రయ్య(బావి) నుంచి గన్యాగుల గ్రామానికి చేరే 4.60కిలో మీటర్ల వరకు వెయ్యడానికి బిల్లు 4.20కోట్లతో సాంక్షన్ కావడంతో నాగపూర్ గ్రామస్తులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, ఎంపీటీసీ శ్రీశైలం, ఉప సర్పంచ్ సునీత, వెంకటేష్, మాజీ సర్పంచ్ నరహరి, సింగిల్ విండో చైర్మన్ రఘు, మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో సెంట్రల్ లైటింగ్ చెట్లు

వనపర్తి రూరల్ : మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చరవతో వనపర్తి జిల్లాలో రోడ్డు విస్తరణలో రెండు రోడ్ల మధ్యలో సెంట్రల్ లైటింగ్, అధునాతన చెట్లను మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌లు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి రాజుచౌరస్తా వరకు చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, ఏఈ భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్స్ బండారి కృష్ణ, కాగితాల లక్ష్మీనారాయణ, నందిమల్ల భువనేశ్వరి, శ్యామ్, స్టార్ రహీం, ఎల్ఐసీ కృష్ణ, పాకనాటి కృష్ణ, వినోద్ గౌడ్, శ్రీమన్నాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రచారం

ఆత్మకూర్ : తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశానుసారం ఇంటింటి ప్రచారంలో భాగంగా శనివారం ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల గ్రామంలో కొనసాగింది. ఈ సందర్భంగా నియోజకవర్గం అధ్యక్షులు తులసిరాజు మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరమేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలి : ఎస్పీ

నవతెలంగాణ -వనపర్తి రూరల్

పోలీసు వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వనపర్తి పోలీస్ స్టేషన్ సిబ్బంది పనితీరును సామాన్య ప్రజలకు అందిస్తున్నటువంటి సేవలను తెలుసుకోవాడానికి వనపర్తి డీఎస్పీ ఆనందారెడ్డి, వనపర్తి సీఐ మహేశ్వర్, కొత్తకోట సీఐ శ్రీనివాసరెడ్డి, ఆత్మకూరు సీఐ రత్నం, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలు 2021-22లో ఆరు నెలల కాలంలో జనవరి నుండి జూన్ వరకు నమోదైన కేసులను ప్రస్తుత సంవత్సరం గడచిన ఆరు నెలల కాలంలో నమోదయినటువంటి కేసులతో సరిపోల్చి వాటికి సంబంధించిన వివిధ ఆదేశాలను ఇచ్చారు. వివిధ పోలీస్ స్టేషన్లలో ఉన్నటువంటి పెండింగ్ కేసులను వెంటనే విచారణ చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీస్ అగ్ర భాగాన నిలిచిందని అన్నారు. పోలీసులు ప్రజలతో మమేకమై పని చేయాలని బాధితులు ధైర్యంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసే విధంగా వాతావరణం ఉండాలని సూచించారు. వర్గాల ఫిర్యాదుదారులను ఇరువురి వాదనలు విన్న తర్వాత పారదర్శకంగా సమస్య పరిష్కరించాలన్నారు. చట్టాన్ని చేతిలో తీసుకునే హక్కు ఎవరికీ లేదని వివాదాలకు ప్రజలు దూరంగా ఉండాలని కోరారు. స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె సూచించారు. వనపర్తి జిల్లా పోలీసులు తీసుకుంటున్న చర్యల వల్ల జిల్లాలో వివిధ రకాల నేరాల శాతం చాలా తగ్గిందని, నేర దర్యాప్తులు సివిల్, ట్రాఫిక్ అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలన్నారు. మైనర్ డ్రైవింగ్, సరైనటువంటి నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్న వాహనాల కోసం ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అటువంటి వాహన యజమానుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మహిళల భద్రత కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వారి ఫిర్యాదుల పట్ల సత్వరమే స్పందించి తగిన విధంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మల్టీ పర్పస్ వర్కర్స్ విధాన్ని రద్దు చేయాలి : సీఐటీయూ

వనపర్తి : గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జూలై 6 నుంచి కొనసాగుతున్న సమ్మె శనివారానికి 10వ రోజుకు చేరుకుంది వనపర్తి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెనుద్దేశించి పుట్ట ఆంజనేయులు మాట్లాడారు. ఇది రాష్ట్ర వ్యాప్త సమ్మె అని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరూ సమ్మె కొనసాగించాలన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, కార్మికులందరినీ అందరినీ పర్మనెంట్ చేయాలన్నారు. కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులు నియమించాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. 8గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు హన్మంతు నాయక్, రామ్ చంద్రయ్య, చంద్రయ్య, శ్రీను, స్వామి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గోపాల్‌పేటలో : మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. గోపాల్‌పేట మండల కేంద్రంలో చేపట్టిన జీపీ కార్మికుల సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. రాజకీయ వేధింపులు అక్రమ తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు మద్దిలేటి, ఐఎస్‌టీయూ జిల్లా కార్యదర్శి కురుమయ్య. ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్షులు కురుమయ్య, రాజ్ కుమార్, నరేష్, నాగేష్, సాయమ్మ, చెన్నమ్మ పాల్గొన్నారు.





పెద్దమందడిలో : తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జూలై 6 నుండి జరిగే సమ్మె శనివారం 10వ రోజు చేరుకుంది. పెద్దమందడి మండల కేంద్రం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరంలో వనపర్తి సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు సాంబశివుడు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు వెంకటయ్య కార్యదర్శి గట్టమ్మ, నాయకులు నిరంజన్, రేణుక, సుందరయ్య, శాంతయ్య పాల్గొన్నారు.

కొత్తకోటలో : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీఓ కార్యాలయం నుంచి కొత్తకోట చౌరస్తా వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ప్రసాద్ మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు కొత్తకోట మండల అన్ని గ్రామాల వర్కర్లు భాస్కర్, సహదేవుడు, నగేష్, కరీం, బొజ్జన్న, తిరుపతన్న, గోపాల్, అప్పారాల పరమేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి



పెద్దమందడి : మండల పరిధిలోని మణిగిల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రధానోపాధ్యాయులు శంకర్‌గౌడ్ అధ్యక్షతన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఉన్నత పాఠశాలకు ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను తన సొంత డబ్బులతో ఏర్పాటు చేయిస్తానని విద్యార్థులకు తెలియజేశారు. సమావేశానంతరం పాఠశాల విద్యార్థులు చైర్మన్ గారితో మాట్లాడుతూ తమ సమస్యలు చెప్పుకున్నారు. పాఠశాల భద్రత విషయమై పోలీసు శాఖ సహాయం తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శంకర్ గౌడ్, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, గాయకులు పెండెం నాగరాజు, గ్రామ కార్యదర్శి కృష్ణ నాయక్ ,ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర్లు గౌడ్, విష్ణువర్ధన్, నాగేశ్వరమ్మ సురేంద్రనాథ్, చంద్రకళ, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

కష్టపడే తత్వం అలవర్చుకోవాలి

వనపర్తి : మంచి ప్రవర్తన, కష్టపడే తత్వం అలవర్చు కుంటే ఉన్నత శిఖరాలకు ఎదగొచ్చని ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ బి.రవికుమార్ విద్యార్థులకు సూచించారు. వనపర్తి పట్టణంలోని ప్రతిభ ఉన్నత పాఠశాలలో చట్టాలపై శనివారం అవగాహన సద స్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ బి.రవికుమార్ హాజరై మా ట్లాడారు. విద్యార్థినీ, విద్యార్థులు చట్టాలపై ఇప్ప టి నుండే సరైన అవగాహన కలిగి ఉండాలని లేని పక్షంలో అనేక కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నా రు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ హెడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య, పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్ బాబు, ప్రిన్సిపల్ ప్రతిభ పాటిల్, వైస్ ప్రిన్సిపల్ రమేష్ నాయక్, పాల్గొన్నారు

గురుకులలో గోరింటాకు పండుగ

కొత్తకోట : కొత్తకోట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో గోరింటాకు పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, ఉపాధ్యాయనీ బృందం గోరింటాకును తమ చేతులకు పెట్టుకుని సంబరాలు జరుపుకున్నారు. కొత్తగా పాఠశాలలో చేరిన ఐదవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థినులకు ఫ్రెషర్స్‌డే కూడా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాలతి, ఉపాధ్యాయనీ బృందం, విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



25న పోచమ్మ పండుగ

ఆత్మకూరు : అమరచింత పట్టణంలో శ్రీకృష్ణ నగర్ లో వెలిసిన పోచమ్మ తల్లి అమ్మగారి బోనాల పండుగ ఉత్సవాలు ఈనెల 25 మంగళవారం రోజు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్ రెడ్డి, తాటికొండ రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోజు ఉదయం ఏడు గంటలకు అమ్మవారికి అభిషేకం నిర్వహించి బోనాల పండుగ ప్రారంభం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటి కార్యక్రమంలో గ్రామ పెద్దలు కృష్ణయ్య, చిన్న బుచ న్న, రవి, కురువ మాబన్న, వెంకటన్న, శ్రీను, మరియు వివిధ కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

10వ వార్డులో బీఆర్ఎస్ ప్రచారం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చలవతో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను బీఆర్ఎస్ నాయకులు శనివారం నాడు 13 నాగవరంలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, ఇంచార్జ్ అరుణ్ ప్రకాష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, సింగిల్ విండో చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, కావలి నరేష్, పెద్దముక్కల రవి, కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, కంచరవి, పుట్టపాక మహేష్, బండారు కృష్ణ, స్టార్ రహీం, నందిమల్ల శ్యామ్, గోపాల్ యాదవ్, నాగన్నయాదవ్ ఆవుల రమేష్, మోహన్, చీర్ల కేశవులు, సూర్యవంశం గిరి, దానియేలు, బొబ్బిలి ప్రేమకుమార్, రామచంద్రయ్య, పేట తిరుపతయ్య పాల్గొన్నారు.



ఓబీసీలు మేలుకొని బాధ్యతతో ముందుకెళ్లాలి

వనపర్తి : 'ఓబీసీ మేలుకో.. నీ బాధ్యత తెలుసుకో.. మీ హక్కును సాధించుకో' అంటూ ఓబీసి ఐక్య వేదిక నాయకులు ఓబీసీ నాయకులను జాగృతం చేస్తున్నారు. బీసీ యువతకు 50శాతం పైగా సీట్లు సాధించాల ని, త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించే బీసీ గర్జనకు అధిక సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఐక్య వేదిక పిలుప మేరకు మేరకు వనపర్తి మండలంలోని మెంటేపల్లి, కడుకుంట్ల, పెద్దగూడెం గ్రామా లను శనివారం సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పీసీసీ మాజీ సభ్యులు బండారు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. వి.హెచ్.హనుమంతరా వు, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు కత్తి వెంకట స్వామి ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ శంకర్ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ సతీష్‌యాదవ్, మహిళా మాజీ అధ్యక్షురాలు ధనలక్ష్మి, వనపర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మెంటేపల్లి, పెద్దగూడెం, కడుకుంట్ల గ్రామస్తులు, మాజీ ఉపసర్పంచ్, ఈర్లదిన్నె సత్య నారాయణ, పెద్దగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సలహాదారుడు నాగన్న పాల్గొన్నారు.



మళ్లీ ప్రారంభమైన 'రోడ్డు విస్తరణ'

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో నాలుగు లైన్ల రోడ్డు పనుల్లో భాగంగా రాజీవ్ చౌరస్తా నుంచి పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఆర్టీసీ బస్టాండు, ఆర్డీవో కార్యాలం వరకు పనులు కొనసాగుతున్నాయి. అలాగే రూరల్ పోలీస్ స్టేషన్, రామాలయం రహదారి వెంట మర్రికుంట వరకు మూడు కిలో మీటర్ల మేర ఈ రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతాయని అధికారులు చెబుతున్నారు. వనపర్తి పట్టణంలో రోడ్ల విస్తరణకు ప్రభుత్వం రూ.49.5 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. పట్టణంలో నాలుగు లైన్ల రోడ్డు విస్తరణకు పనులు ప్రారంభించి దాదాపు ఏడాదిన్న గడుస్తోంది. ఇందులో ప్రధానంగా రోడ్డుకు ఇరువైపులా అక్కడక్కడ షాపులు, ఇళ్ల కూల్చివేత పనులే ఉన్నాయి. ఈ భవనాల కూల్చివేత పనులు పూర్తయితే దాదాపు రోడ్డు విస్తరణకు లైన్ క్లియర్ అయినట్లే. ఇప్పటి వరకు ప్రధాన రహదారి పనులు కొత్తకోట, పాన్‌గల్, ఘనపురం రోడ్డు పనులు దాదాపు 50 శాతం పూర్తి అయ్యాయి.



కేజీబీవీ పాఠశాలను ఎంపీ సందర్శన



వంగూరు : వంగూరు మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ పాఠశాలను సందర్శించి రికార్డులను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో పేదల బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ఉంటారు కావున నాణ్యమైన విద్యని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా తమ నిధుల నుండి 5 లక్షలు సాంక్షన్ చేయించి మౌలిక వసతులను సరిగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. సరిపోవు అని ఉపాధ్యాయులు ఎంపీ దృష్టికి తీసుకు వెళ్ళాక మరల ఐదు లక్షలు ఇస్తానని సభాముఖంగా తెలియజేశారు . ఏదేమైనాప్పటికీ పేద విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకొని తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు . మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు . మరల 5 లక్షల వేయంతో ఎంపీ నిధుల నుండి ఐమాక్స్ లైట్లు కేజీబీవీ పాఠశాల మొత్తానికి కలరు వేయించాలని అన్నారు.మాజీ లక్ష్మమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ సభ్యులు హమీద్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్టారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి కల్వకుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి లాలు యాదవ్, ఎల్లా గౌడ్ నారాయణరావు, ప్రవీణ్ రెడ్డి కిష్టారెడ్డి, సైదులు, శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీవో విజయభాస్కర్ ,ఎంఈఓ శంకర్ నాయక్, స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణవేణి , ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థినిల ఆరోగ్యంపై ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ- తాడూరు

హాస్టల్ విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ తాడుర్ మండల కేంద్రాలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంక్షేమ అధికారి శ్రీధర్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినిల వసతులను పరిశీలించి, పలు సూచనలను సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మలకోసం ప్రభుత్వం కృషి

కోడేరు : మండల కేంద్రంలోని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దు రెడ్డి రఘు వర్ధన్ రెడ్డి నివాసంలో మండలంలో ఉన్న విశ్వకర్మలనాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 18 న నాగర్ కర్నూల్లో సాయి గార్డెన్ లో విశ్వకర్మల మహాసభను ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ఆ యొక్క మహా సభకు విశ్వకర్మలు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రఘు వర్ధన్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా రఘు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని అన్నారు. అదేవిధంగా విశ్వకర్మల అభివృద్ధి కోసం కొల్లాపూర్ నియోజక వర్గం మరియు కోడేరు మండలంలో ఉన్న ప్రతి ఇంటి విర్శకర్మలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కచ్చితంగా మహా సభకు వస్తానని తెలిపారు. ఆహ్వానించేవారు సురేష్, ప్రదీప్ వి శ్వకర్మ నాయకులు ఉన్నారు.

శేషన్ కుటుంబానికి అండగా ఉంటాం.



నవతెలంగాణ- వెల్దండ

అనారోగ్యంతో మృతి చెందిన శేషన్ కుటుంబానికి ఐక్యత ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి అన్నారు. శేషన్ కుటుంబాన్ని శనివారం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ 5 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గతంలో శేషన్ వైద్య ఖర్చుల నిమిత్తం 50 వేల ఆర్థిక సహాయాన్ని శేషన్ కుటుంబానికి అందించడం జరిగిందన్నారు. ముందు ముందు ఐక్యత ఫౌండేషన్ శేషన్ కుటుంబానికి అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నాయకులు గిరిజన అధ్యక్షులు పంతుల నాయక్ , రమేష్ నాయక్ , గన్యా నాయక్, సరేందర్ నాయక్, వెంకట్ నాయక్, లక్ష్మణ్ తడిదరులు ఉన్నారు.

భీమయ్యను ఎమ్మెల్యే పరామర్శ

నవ తెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెరుకూరు గ్రామానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ .10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ధైర్య పడోద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట జెడ్పిటిసి విజితా రెడ్డి , ఎంపీపీ విజయ , వైస్ ఎంపిపి శాంతి , ఉప సర్పంచ్ నర్సింహ , వెంకటయ్య గౌడ్ తదతరులు ఉన్నారు.

29 న ఆత్మగౌరవ సభ

కందనూలు : ఈనెల 29వ తేదీన ఉమ్మడి పాలమూరు జిల్లాలో నిర్వహించే దళిత జర్నలిస్టుల ఫోరం ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా దళిత జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు పి. వెంకటస్వామి నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న దళిత జర్నలిస్టుల కు పిలుపునిచ్చాడు.శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆఫీస్ అవరణలో దళిత జర్నలిస్టుల ఫోరం ఆత్మ గౌరవ సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత జర్నలిస్టుల పై జరుగుతున్న దాడులపై ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పత్రికలో పనిచేస్తున్న ప్రింటు మరియు ఎలక్ట్రానిక్ లో ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న ప్రతి దళిత జర్నలిస్టులకు దళిత బందు పథకాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొటా శ్రీనివాసులు,నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు బొటా వెంకటేష్, దళిత జర్నలిస్టులు నాగన్న, పరశురాము,వంగూరి జయశంకర్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

ముగిసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్



సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క గారి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయ వంతంగా ముగిసిన సందర్భంగా నేడు అసెంబ్లీ లో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు శ్రీ చింతలపల్లి జగదీశ్వర్ రావులి గారు వారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపాలి

పెంట్ల వెల్లి : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురలో పిటిఎమ్ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరామకృష్ణ రావ్ మాట్లాడుతూ విద్యార్థులు ను క్రమశిక్షణ తో వుండే విధంగా చదువు పట్ల శ్రద్ధ చూపడం ఇంటి దగ్గర ఇంటిపని చేయడం మరియు చదవడం వ్రాయడం చేయాలని, రెగ్యులర్ గా పిల్లలు ప్రతిరోజూ పాఠశాల కు ఉపస్థితి కావాలని,హెయిర్ కటింగ్ మరియు టీవీలు, సెల్ ఫోన్ లు పిల్లల కు అందుబాటులో ఉండకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు వారు సూచించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సీఆర్పీ రాజేందర్ గౌడ్ పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా సర్వసభ సమావేశం..

- సగానికి పైగా హాజరుకాని ప్రజాప్రతినిధులు.
- చంద్రయాన్ విజయంలో శాస్త్రవేత్తల తీరుపై హర్షం.

ఊరుకొండ : ఊరుకొండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శనివారం ఎంపీపీ బక్క రాధజంగయ్య అధక్ష్యతన ఏర్పాటుచేసిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది. మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి మండల ప్రజా ప్రతినిధులు సగానికి పైగా హాజరు కాకపోవడం గమనార్హం. మండలంలోని వివిధ శాఖల అధికారులు సైతం హాజరు కాకుండా క్రింది స్థాయి అధికారులను సమావేశానికి పంపి తమ ఎజెండాలు మక్కికి మక్కి చెప్పడం పరిపాటిగా మారింది. అధికారులు ప్రజాప్రతినిధులు ఎవ్వరు రాకపోయినా అడిగే నాధుడు కరువయ్యాడని పలువురు విమర్శిస్తున్నారు. సర్వసభ్య సమావేశంలో సమస్యలు పరిష్కారం కావడం లేదనే ప్రజా ప్రతినిధులు హాజరుకావడం లేదనే విమర్శలు మండలంలో బాహాటంగా వినిపిస్తున్నాయి. అంతకుముందు సమావేశంలో మొదటగా చంద్రయాన్ విజయములో పాలు పంచుకున్న శాస్త్రవేత్తలను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు కలిమిచర్ల గోపాల్ గుప్త, జినుగుల లావణ్య అమరేశ్వర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఖలీమ్ పాష, సర్పంచులు కొమ్ము రాజయ్య, తలసాని అనిల్ రెడ్డి, దుబ్బ వనజ బాలస్వామి, పాతర్ల సుదర్శన్, ఆంజనేయులు, ఎంపీడీవో ప్రభాకర్, ఎంపీఓ వెంకటేష్, శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట అసెంబ్లీ బరిలో ఎంపీ రాములు..?

నవ తెలంగాణ -అచ్చంపేట





నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం లో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో అసెంబ్లీ బరిలో నాగర్ కర్నూల్ ఎంపీ ,పోతుగంటి రాములు బారాస నుంచి పోటీ చేయనున్నారని నియోజకవర్గంలో బలంగా చర్చ జరుగుతుంది. ఎంపి రాములు అభిమానులు, శ్రేయోభిలాషులు అచ్చంపేట లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తారని బహిర్గతంగా ప్రచారం చేస్తున్నారు. రాములు అందర్నీ కలుపుకుపోయే తత్వం ఉంటుందని ఎలాంటి అభివృద్ధి పనుల పైన నాయకులు, కార్యకర్తలతో కలిసి సమిష్టి నిర్ణయాలు తీసు కుంటారని, నియోజకవర్గంలో రాములు మంచి పేరు ఉంది. అచ్చంపేట ప్రాంతంలో ఆయనకు వర్గ పోరులేదు సొంత క్యాడరు బలంగా ఉంది. గ్రామీణ ప్రాంత ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. గుండురు రాములు అంటే వృద్ధులు కూడా గుర్తుపడతారు. 1994, 1999, 2008.లో మూడుసార్లు అచ్చంపేట అసెంబ్లీగా గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో క్రీడల శాఖ మంత్రిగా పనిచేశారు. నియోజక వర్గంలో ఎన్ని అభివృద్ధి పనులు చేశారు. క్రీడాకారుల కోసం ఎన్టీఆర్ స్టేడియం, మినీ ఇండోర్ స్టేడియం , ముస్లింల ప్రార్థన స్థలం కోసం ఈద్గ కు భూమి కేటాయించారు. మండల పరిధిలోని నిరంజన్ షావాలి దర్గాకు అభివృద్ధికి నిధులు కేటాయించారు. 26/11 సబ్‌స్టేషన్ మంజూరు చేయించారు. ఎన్నో ఏళ్లుగా చీకట్లో ఉన్న వటవర్లపల్లి గ్రామానికి మున్నూరు నుండి వటవర్ల పళ్ళికి విద్యుత్తు లైను ఏర్పాటు చేసి, కరెంటు సౌకర్యం అందించారు. నియోజకవర్గంలో ఎస్సీ సంక్షేమ వసతి గృహాలు నిర్మాణం చేశారు. ప్రస్తుతం భారత రాష్ట్ర సమితిలో ఉన్న నాయకులు అధికంగా గతంలో రాములతో కలిసి టిడిపి పార్టీలో పనిచేసిన అధికంగా ఉన్నారు. వారున్నారు. వారందరితో ఇప్పటికీ రాములకు స్నేహపూర్వక వాతావరణం ఉంది. రాములకు టికెట్ ఇస్తే వీరంతా సంపూర్ణంగా మద్దతు ఉంటుందనేది రాజకీయ నాయకులు విశ్లేషిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా పార్టీ అధిష్టానం అవకాశం ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనప్పటికీ ఎంపీ రాములు అసెంబ్లీ బరిలో ఉంటారు. అనేది నల్లమలలో చర్చ బలంగా జరుగుతుంది.

విద్యార్థినిలు ఏకాగ్రతతో చదివి విద్యలో రాణించాలి : ఎమ్మెల్యే



బల్మూరు : విద్యార్థినిలు ఏకాగ్రతతో చదివి విద్యలో రాణించాలనీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నిర్వహించిన తల్లితండ్రుల సమా వేశంలో పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం విద్యార్థిని, విద్యార్థులు చదువుకునేందుకు అనేక వసతులు సదు పాయాలు కల్పించిందని, విద్యార్థినిలు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రుల ఆశయం కోసం కృషిచేసి విద్యను నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచి ంచారు. తల్లిదండ్రులు పొలం పనుల పై ఉన్న మక్కువ విద్యార్థిని, విద్యార్థులపై కూడా పెడితే వారు భవిష్యత్తులో గొప్ప మేధావులుగా తయా రవుతారని పేర్కొన్నారు.రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల, కళాశాల విద్యార్థిని లకు శాలువాతో సత్కరించి వారిని అభినం దించారు. అనంతరం విద్యార్థినీలు చేసిన సాం స్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెనేపల్లి అరుణ, పిఎసిఎస్ చైర్మెన్ జబ్బు నరసయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ శివ శంకర్, నాయకులు గోపాల్ నాయక్, చంద్ర మోహన్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కేజీబీవీ ఎస్ ఓ లలిత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - వంగూరు



వంగూరు మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ వేనేపల్లి లక్ష్మమ్మ దశదినకర్మలో స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు లేకపోవడం బిఆర్ ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేయించి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పాత నేరాల పైన దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్



నవతెలంగాణ- కందనూలు

జిల్లాలో రానున్న అసెంబ్లీ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వర్తించేలా పోలీస్ యంత్రాంగం పటిష్ఠ మందస్తు చర్యలను తోపాటు పాత నేరాల పైన దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కే మనోహర్ తో కలిసి కలెక్టర్ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...గత ఎన్నికల్లో జిల్లాలో జరిగిన సంఘటనలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాల్లో వంద శాతం ఓటింగ్ జరిగేలా కృషి చేయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, శాంతియుతంగా జరిగేలా పోలీస్ అధికారులు పనిచేయాలన్నారు. ఎన్నికల సందర్భంగా చెక్ పోస్టుల ఏర్పాటుతో పాటు సిబ్బందిని సమాయత్తం చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, విధులపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతోపాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని జిల్లా పోలీస్ యంత్రాంగాని ఎస్పీ కే మనోహర్ దిశానిర్దేశం చేశారు. నేర నియంత్రణ సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పి రామేశ్వర్, డీఎస్పీలు సిఐలు ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

'జీపీ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న ప్రభుత్వం'



పెద్దకొత్తపల్లి : ఎన్ని ప్రభుత్వాలు మారిన గ్రామపంచాయతీ వర్కర్స్ కు కనీస వేతనాలను ఇవ్వాలని వారిని రెగ్యులర్ చేయాలని ఏ ప్రభుత్వానికి లేదని వారి శ్రమదోపిడిని ప్రభుత్వాలు సొమ్ము చేసుకుంటున్నాయని , తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు, పెద్దాపురం శాలిశ్వర్ అన్నారు అన్నారు. శనివారం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు రజక వృత్తిదారుల సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, కోట్రనవీన్ కుమార్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఇంద్రకంటి బాలస్వామి, రజక వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షులు ఇంద్రకంటి అలీ అక్బర్, మండల నాయకులు, మొగిలి నాగరాజు, తిప్పరాజు రమేష్, రజక వృత్తిదారుసంఘం, నాయకులు పాల్గొన్నారు.

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,751 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ వారు కార్మికులకు వెంటనే పిఆర్సి అమలు చేయాలని కనీస వేతన 26,000 అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె పదవ రోజుకు చేరుకున్న సందర్భంగా ఎంపీపీ నరసింహారెడ్డికి జడ్పిటిసి శ్రీశైలంకు వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కుసునూరు రామకృష్ణ , రాము కురుమయ్య కాసిం ఈ సూప్ శాంతయ్య కృష్ణ వెంకటరెడ్డి రాము నాగయ్య తిరుపతయ్య ఎల్లయ్య కురుమయ్య కృష్ణయ్య వెంకటయ్య అలివేలమ్మ దేవేంద్రమ్మ వెంకటమ్మ రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలకేంద్రం యందు నిర్వహించినటువంటి తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ 10 రోజు సమ్మె కార్యక్రమంలో భాగంగా బిక్షాటన కార్యక్రమాన్ని నిరసనగా నిర్వహించారు ఈ క్రార్యక్రమంలో బిజినపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు రాములు స్వామి మైబూస్ మల్లేష్ సురేష్ దస్తగిరి శివ రామకృష్ణ కతాల్ రామచంద్రయ్య వెంకటయ్య శంకరమ్మ ప్రమీల ఎల్లమ్మ బంగరమ్మ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు 10 వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసే వరకు సమ్మె విరమించబోమని గ్రామపంచాయతీ కార్మికులు తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బి రాములు , ప్రధాన కార్యదర్శి ఎస్ సాయిబాబు, ఉపాధ్యక్షులు ఎం. శేఖర్, సహ కార్యదర్శి ఎండి కాజా, కోశాధికారి ఏసు, శ్రీనివాసులు, మండల గ్రామ పంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు.

తాడూరు : మండల కేంద్రంలో తాడూరు మండలానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మెలో పాల్గొన్న కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సిఐటియు, పారిశుద్ధ్య కార్మికులను కలుపుకొని ఈనెల, 6, తారీకు నుండి నేటికీ ముగించకుండా చేస్తున్న సమ్మె, ప్రభుత్వం దిగివచ్చి పరిశుద్ధ కార్మికుల యొక్క వేతనాలు 19,000 వేలకు, వేతనాలు పెంచే విధంగా డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మె, విరమించుకోమని చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మయ్య , కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, సోషల్ మీడియా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్, మద్దెల చంటి ,కేవీపీఎస్, జిల్లా అధ్యక్షులు, అంతటి కాశన్న,పారిశుద్ధ్య కార్మిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు

వంగూరు : గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వేల కట్టలేనివి అని తెలంగాణ మున్సిపాలిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం వంగూరు మండల కేంద్రంలో పదవరోజు సమ్మెకు దిగిన పారిశుద్ధ్య కార్మికులకు మద్దతు తెలిపారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి పదవ రోజుకు చేరుకుంది. పదవరోజు మండల గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె ప్రదేశం నుంచి బస్టాండ్ వరకు ఉన్న కిరాణా షాపుల వద్ద బిక్షాటన చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు కన్వీనర్ ఇంద్రకంటి బాలస్వామి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రయ్య ఉపాధ్యక్షులు సిద్దయ్య, గ్రామపంచాయతీ కార్మికులు మదిలేటి, బి . సాయిరాం, వాటర్ మల్లయ్య ,ఎరుపల్లి రవి, రాఘవేందర్, టి రాముడు, రాంబాబు గౌడ్, ఎల్లమ్మ ,చెన్నమ్మ ,గౌరమ్మ ,జలాల రేణుక, సాతాపూర్ లక్ష్మయ్య ,ఈశ్వరయ్య, పగిడాల పరుశురామ్ మండల గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

ఊరుకొండ : గ్రామపంచాయతీ పారిశుద్య కార్మికులు అడిగే దాంట్లో న్యాయం ఉందని.. వారి ఉద్యోగాలను పర్మనెంట్ చేసి.. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బీఎస్పీ జడ్చర్ల ఇంచార్జి శివ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఊరుకొండ మండల కేంద్రంలో అలుపెరుగని పోరాటం చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె బాట కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని వారికి పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జడ్చర్ల ఇంచార్జి శివకుమార్ , కెవీపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జగన్, బీఎస్పీ అసెంబ్లీ ఇంచార్జి శివ కుమార్, అసెంబ్లీ అధ్యక్షులు లీడర్ శ్రీను, మండల అధ్యక్షుడు చరణ్ తేజ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మండల నాయకులు పరశురాం, రాజు, శేఖర్, వంశీ, అంజి, ఆంజనేయులు, బాలు, జగన్, సాయి, ప్రసాద్, అనిల్, శ్యాంకుమార్, రాజు, శేఖర్, బీఎస్పీ నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మిక సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు డిమాండ్ చేశారు. ఉప్పునుంతల మండలం కేంద్రంలోని అన్ని గ్రామపంచాయతీ కార్మికుల సోదరుల సమ్మెకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలిపారు..ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మల్లేష్ సైదులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు పది రోజుల నుండి సమ్మె చేస్తా ఉన్న ప్రభుత్వం పట్టి పట్టనట్లు గా వ్యవహరిస్తుందని సిటియు జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్ విమర్శించారు, ఈ సందర్భంగా కార్మికులు చెవిలో పూలు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు,. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు, చిట్టెమ్మ, కృష్ణయ్య, చందు, అమ్ములమ్మ, ఈశ్వర్, ఈశ్వరయ్య, చాలమ్మ, ఈశ్వరమ్మ, దేవమ్మ, పాల్గొన్నారు.



17న గురుకుల ఉపాధ్యాయుల ధర్నా

నవతెలంగాణ -కందనూలు

వివిధ యాజమాన్యాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల తక్షణ పరిష్కారం కోసం జూలై 17, సోమవారం జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం ఎదుట టిఎస్ యుటిఎఫ్ తలపెట్టిన ధర్నాలో అన్ని యాజమాన్యాల గురుకులాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.కృష్ణ, డాక్టర్ యం.శ్రీధర్ శర్మ పిలుపునిచ్చారు. ఆమేరకు వారు వివిధ గురుకులాలను సందర్శిస్తూ ఉపాధ్యాయుల నిరంతర కృషి వలన గురుకుల విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ అత్యద్భుత ఫలితాలను సాధిస్తున్నారనీ, కానీ వారి శ్రమను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.చిన్నయ్య కె.శంకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.రమాదేవి, జిల్లా కోశాధికారి జె.బాల్ రాజు జిల్లా కార్యదర్శులు ఉన్నారు.

జర్నలిస్టు నిరంజన్‌ను ఎమ్మెల్యే పరామర్శ



బల్మూరు : బల్మూరు మండల కేంద్రానికి చెందిన పత్రికా విలేఖరి నిరంజన్ గౌడ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకొని నేడు వారి స్వగృహంలో పరామర్శించి, ఆరోగ్యాన్ని మంచిగా చూసుకోవాలని తెలిపారు.

జనరల్ ఆస్పత్రిలో మౌలిక వసతులు కల్పించాలి

నవతెలంగాణ కందనూలు



జిల్లా జనరల్ ఆస్పత్రిలో కనీస మౌలిక వసతులు లేవని పరిశుభ్రత ఏమాత్రం కూడా లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి అశోక్ అన్నారు. శని వారం సీపీఐ(ఎం) బృందం ఆసుపత్రిలో సర్వే నిర్వహి ంచారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మూత్రశాలలకు కనీసం తలుపులు కూడా లేవని మూత్రశాలలలో నీరు కూడా సక్రమంగా సరపరలేదని అన్నారు. వైద్య ఆరోగ్య అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు సత్యనారాయణ సుభాష్ సురేష్ కుమార్ శివరాములు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

19న మైనార్టీ లోన్లకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ - కందనూలు

కందనూలు నవ తెలంగాణ మైనార్టీ లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 19వ తారీఖున ఇంటర్వ్యూలో నిర్వహిస్తున్నట్లు మండల పంచాయతీ అధికారి ఎం లింగయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మైనారిటీ లోన్ల కోసం నాగర్ కర్నూల్ మండల పరిధిలో 92 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.దరఖాస్తు చేసుకున్న వారు ఈనెల 19వ తారీఖున ఉదయం 11 గంటలకు నాగర్ కర్నూల్ ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించబడునని, ఇంటర్వ్యూ కు వచ్చే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కాగలరని ఒక ప్రకటనలో తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా..

నవ తెలంగాణ- వెల్దండ

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కల్వకుర్తి జైపాల్ యాదవ్ అన్నారు. శని వారం వెల్దండ మండలంలోని శంకర్ కొండ తండా , చెరుకూరు , నారాయణపూర్ , మర్రి గుంత తండా , కేస్లీ తండా , కుప్పగడ్డ బొల్లంపల్లి , బండోన్ పల్లి గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ భవనాలు , పల్లె దావఖనా రూ . 1.60 కోట్లతో నూతన భవనాలను నిర్మాణలకు ఎమ్మెల్యే పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వెల్దండ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బి ఆర్ యస్ 3 వ సారి రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజితా రెడ్డి , ఎంపీపీ విజయ , వైస్ ఎంపీపీ శాంతి , ఎంపీడీవో శ్రీనివాస్ , తహశీదార్ రవి కుమార్ , సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు భూపతిరెడ్డి , మాజీ వైస్ ఎంపిపి వెంకటయ్య గౌడ్ , సర్పంచ్ లు శ్రీను నాయక్ , పత్యా నాయక్ , అపర్ణ , కమిటి, అంజయ్య బుజ్జి, అంజి నాయక్, బీరయ్య నాయకులు జైపాల్ నాయక్, గోపాల్ నాయక్ , నారాయణ, జంగిలి యాదగిరి , నరసింహ, రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోరింటాకు ఉత్సవాలు



ఉప్పునుంతల : ఉప్పునుంతల మం డల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఘనంగా గోరింటాకు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ హన్మంత్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీ లక్ష్మి రావు, శ్రీనివాసమూర్తి, అనురాధ, అనసూయ, సత్య నారాయణ, సతీశ్, కల్పన, చంద్రశేఖర్, శ్యాంసుందర్ గౌడ్, అజ్మ తుల్లా, నాగేశ్వరరావు, పర్వతాలు శ్రీలత, అజీమొద్దీన్, కమలమ్మ గార్లు పాల్గొన్నారు.

నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ వరాల జల్లు

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి సీఎం కేసీఆర్ సహకారంతో మరో 55 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నాగర్ కర్నూల్ నియోజకవర్గనికి ప్రత్యేక అభివృద్ధి నిధుల నుండి రెండో విడత 55 కోట్ల రూపాయలు మంజూరు. నాగర్ కర్నూల్ నియోజక వర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం తన సిఫార్సు మేరకు ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి 55 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, ఈ నెల 12న బుధవారం సీఎం కేసీఆర్ గారిని ప్రత్యేకంగా కలిసి విన్నవించడంతో వెంటనే స్పందించిన సీఎం 55 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవో నెంబర్ 258 విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు, అడిగిన వెంటనే మొదటి విడత 50 కోట్ల 40 లక్షల నిధులు,మళ్ళీ ఈరోజు 55 కోట్ల నిధులు మొత్తం 105 కోట్ల 40 లక్షల నిధులు మంజూరు చేసినందుకు నియోజకవర్గ ప్రజల తరపున సీఎం కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట | జోగులాంబ గద్వాల జిల్లా | 4
ఆదివారం 16 జూలై 2023

ఎన్నికలకు రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలి: ఆర్డీవో

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

రానున్న ఎన్నికలను నారాయణపేట జిల్లాలో సజావుగా విజయవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకారం ఎంతో అవసరం అని నారాయణపేట ఆర్డీవో రాంచందర్ అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ ఎలక్ట్రోరల్ జాబితా నూతన ఓటర్ల నమోదు పార్టీ తరఫున బూతు లెవల్ ఏజెంట్ నియామకాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ 18 సంవత్సరాల వయసు కలవారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి శనివారం రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటివరకు ఫారం 6, 7, 8 ద్వారా 19,184 దరఖాస్తులలో 12371 ఎన్రోల్ అప్డేటెడ్ 4871 యాక్సెప్ట్ చేయగా 407 రిజెక్ట్ చేసినట్లు తెలిపారు. ఈనెల 27 లోపు క్లైమ్ లు డిస్పోజల్ చేయబడుతుందని అన్నారు. ఒక ఇంటిలో 6 మంది ఓటర్లు ఉంటే వాటిపై బి. యల్. ఓ. లు విచారణ చేసినట్లు తెలిపారు.ఈ సమావేశంలో తాసిల్దార్ దానయ్య,ఆర్ డి ఓ కార్యాలయ సిబ్బంది బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు విద్యాసాగర్, టిడిపి నుండి వినయ మిత్ర యాదవ్, గంటనోల గోపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ కౌన్సిలర్ ఎండి సలీం, తదితరులు పాల్గొన్నారు.



నేడు ప్రజావాణి రద్దు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



సోమవారం నిర్వహించి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారమ బోనాల పండుగ ప్రభుత్వ సెలవు ఉన్నందున ప్రజా వాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా లో గ్రామ మరియు మండలా ల నుండి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రజలు ఎవ్వరు కూడా ప్రజావాణికి రాకూడదని కలెక్టర్ తెలిపారు.

నేడు పాత పెన్షన్ సాధనకోసం బహిరంగ సభ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్లో ఉదయం 12 గంటలకు పాత పెన్షన్ సాధన కోసం బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు టి ఎస్ సి పి ఎస్ యు జిల్లా నాయకులు తెలిపారు శనివారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇట్టి సభకు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థిత ప్రజ్ఞ హాజరుకానున్నట్లు తెలిపారు.గద్వాల్ జిల్లా కేంద్రంలో ఉదయం 11.00 గంటలకు గద్వాలలో ఫ్లైవోవర్ మీదుగా వాహన ర్యాలీ ప్రారంభమై వయా రాజీవ్ మార్గ్ , పాత బస్టాండ్ , కొత్త బస్టాండ్ మీదుగా అంబేద్కర్ చౌక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బృందావన్ గార్డెన్ లో సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ యాత్రకు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల్ జిల్లా శాఖ తెలిపింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నాగరాజు,రాష్ట్ర సహా అధ్యక్షుడు ,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కోశాధికారి రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వాయి లక్ష్మీనారాయణ,ఎల్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఒక పుస్తకంలో నలుగురు చదువుకునే దీనవ్యవస్థ

నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

విద్యార్థులు పడుతున్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకుని వారికి కావాల్సిన పుస్తకాలను అందించండి నేటి బాలలే రేపటి దేశ పౌరులు అన్నారు. పాఠశాలలు తెరిచే రెండు నెలలు కావస్తుంది పిల్లలకు డ్రెస్సు లు లేవు చదువుకోడానికి పుస్తకాలు లేవు ప్రభుత్వ పాఠశాలలో తాగడానికి నీరు లేవు టాయిలెట్లు లేవు ప్రజా ప్రతినిధులు విద్యావ్యవస్థ దృఢంగా చేయాలి అవసరం లేని దాని కొరకు డబ్బులు ఖర్చు పెడతారు చదువుకొని తలరాతలు మార్చుకునే విద్యార్థులకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టారు ఫోటోలకు ఫోజులు ఇచ్చే బదులు పాఠశాలను సందర్శించండి విద్యార్థుల దీనవ్యవస్థ తెలుస్తుంది ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక ఇద్దరు ముగ్గురు ఉపాధ్యాయుల తోటే పాఠశాలలను నడుపుతున్నారు ప్రజా ప్రతినిధులు ఈ ఉపాధ్యాయుల కొరతను తొందరగా తీర్చండి లేకుంటే రేపు మిమ్ములను విద్యార్థులు అడ్డుకునే పరిస్థితి ఉంది ప్రభుత్వ పాఠశాలలో వసతులు సరిగా లేనందుకు పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలల వైపు చూస్తున్నారు ఇకనైనా ప్రభుత్వ పాఠశాలను సందర్శించే ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

హరితహార కార్యక్రమానికి గుంతలు సిద్ధం.

ఉండవెల్లి : తెలంగాణ మొత్తం ప్రతి సాత్మకంగా చేపట్టిన ఏనిమిదో విడత ఎనిమిదో విడత హరిత హారం కార్యక్రమం లో మొక్కలు నాట్ ఎందుకు గుంతలు సిద్ధంగా ఉంచాలని మండల అభివృద్ధి అధికారి రమణారావు రమణారావు అన్నారు. శనివారం నాడు మండల మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ. గ్రామ పంచాయతీకి ఇచ్చిన టార్గెట్ ప్రకారం మొక్కలను నాటాలన్నారు. ప్రతి గ్రామంలోనూ పొడి తడి చెత్త వేరుపరిచే విధంగా చూడాలని వారు కోరారు గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు పరిశుభ్రత పై దృష్టి పెట్టి అనారోగ్య పాలు కాకుండా చూడాలని తెలిపారు కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గదులను అడిషనల్ ఎస్పి పరిశీలన

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్, పత్తి బజార్లో గల ఓల్డ్ పోలీస్ స్టేషన్ క్వాటర్స్ ఖాళీ స్థలంలో పోలీస్ జాగిలాల కొరకు నూతన గదుల ఏర్పాటు సందర్భంగా శనివారం ఎస్పి ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ నాగేంద్రుడు, మున్సిపల్ కమిషనర్ సునీత, సీఐ రవిబాబు,ఆర్ఐ కృష్ణయ్య పరిశీలించారు. మొత్తం పరిసరాలను పరిశుభ్రం చేయాలని, మెయిన్ రోడ్ నుంచి పోలీస్ జాగిలాలు ఉండే గదుల వరకు ఫోర్ వీలర్ వచ్చే విధంగా ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేయించాలని కమిషనర్ కు తెలిపారు.కమిషనర్ త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

కేజీబీవీ ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం

నవతెలంగాణ- గట్టు



మండల కేంద్రంలోని ఉన్న కేజీబీవీ పాఠశాలకు పనిచేస్తున్న ఏఎస్ఓ గోపిలతను కొన్ని కారణం వలన తొలగించారు సుమారు సంవత్సరం తర్వాత గట్టు కేజీబీవీ పాఠశాలకు వచ్చినందుకు విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు వారి తల్లిదండ్రుల కలిసి ఆమెకు శాలువాతో కు సన్మానం చేసి,కేకు కట్ చేయించారు అంతేకాకుండా పూర్వ విద్యార్థులు పాఠశాలకు 5000 రూపాయల విలువ గల కుర్చీని విరాళంగా అందజశారు ఈ కార్యక్రమంలోని విద్యార్థులు ఉపాధ్యాయులు పద్మ,ఉమాదేవి, సరస్వతి, నందిని,పవిత్ర,శిరీష, నర్సమ్మ,అంజినమ్మ. తదితరులు పాల్గొన్నారు.

19న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ- గట్టు

19న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ఉంటుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు వివి నరసింహ అన్నారు. గట్టు మండలంలోని ఎర్ర తెగులు సోకి నష్టపోయిన మరియు సుంకు రాకుండా ఉన్నటువంటి బోయిలగూడెం ఇందువాసి మాచర్ల గ్రామాల సీడ్ పత్తి పొలాలను పరిశీలన చేసి అక్కడి రైతులతో మాట్లాడుతూ జిల్లాలో సీడు రైతులు ఎర్ర తెగులు సోకడంతో పాటు సుంకు రాకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి నష్టపోయినరని తెలిపారు. ఈ నష్టాల నుంచి రైతులను గట్టి ఎక్కించాలంటే ప్రభుత్వం స్పందించి కంపెనీలతో మాట్లాడి దీనిపై సమగ్రమైన విచారణ చేసి ఎన్ని వేల ఎకరాలలో కంపెనీలు రైతులకు విత్తనాలు ఇచ్చారని తెలిపారు. సాగు కొరకు అలాగే రైతులు ఒక్కొక్క ఎకరాకు ఎంత పెట్టుబడి పెట్టారు అనే విచారణ చేసి నష్టపోయిన రైతం గానికి నష్టపరిహారం ఎకరాకు 80000 రూపాయలు ఇవ్వాలని అలాగే భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు వచ్చినప్పుడు పంటలను కాపాడే విధంగా భీమా సౌకర్యం కల్పించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈనెల 19వ తేదీ రోజు పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు. సీడ్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఏఐకేఎస్ ఆల్ ఇండియా కిషన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి రైతు సంఘం కార్యదర్శి తీగల సాగర్ రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి వస్తున్నారని రైతులు రాజు తిమ్మతి దేవరాజు ఆదాము అబ్రహం తిమ్మప్ప మల్దకల్లు నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వీపనగండ్ల ప్రతినిధులు

నవ తెలంగాణ- వీపనగండ్ల

వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం రోజు వీపనగండ్ల ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, కల్వరాల్ల గ్రామ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు పలువురు నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మండల సమస్యలను మంత్రి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు కొత్తకోటలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలను వీపనగండ్లకు తీసుకురావాలని కోరారు మండల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని కోరారు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది మంత్రిని కలిసిన వారిలో నాయకులు కరుణాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

తెలుగు రాష్ట్రాల పర్యటనలో కెనడా కార్మిక శాఖా మంత్రి

- ఘనస్వాగతం పలికిన సందీప్ కుమార్ మఖ్తల
- అమరజ్యోతి, అంబేద్కర్ స్టాట్యూ, సెక్రటేరియట్ సందర్శించిన కెనడా మినిస్టర్....
- ఆదివారం ఐటీ బోనాలకు సతీసమేతంగా హాజరు...
- తెలంగాణపై ప్రశంసల వర్షం కురిపించిన దీపక్ ఆనంద్....



నవ తెలంగాణ- మక్తల్

నాలుగురోజుల తెలంగాణ పర్యటనలో భాగంగా శనివారం హైదరాబాద్ విచ్చేసిన కెనడా కార్మిక శాఖ మంత్రి దీపక్ ఆనంద్ కు ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి...(డబ్ల్యూటీఐటీసీ) చైర్మన్ సందీప్ కుమార్ మఖ్తల ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా దీపక్ ఆనంద్ దంపతులకు బొకే ఇచ్చి స్వాగతం పలికారు. గతంలో కెనడాలో ఐటీ రంగ అభివృద్ధిలో భాగంగా కెనడాలో పర్యటించిన సందీప్ కుమార్ మఖ్తల కెనడా కార్మిక మంత్రి దీపక్ ఆనంద్ తో సమావేశమయ్యారు. ఆ సమయంలో తెలుగు రాష్ట్రాల పర్యటనకు రావాల్సిందిగా సందీప్ కుమార్ మఖ్తల ఆహ్వానం మేరకు హైదరాబాద్ కు రాగా. వారికి సందీప్ కుమార్ మఖ్తల అద్భుతస్వాగతం పలికారు. తెలుగు రాష్ట్రాల పర్యటనలో భాగంగా తొలుత హైదరాబాద్ లో కెనడా మంత్రి దీపక్ ఆనంద్ అమరజ్యోతి ని దర్శించుకున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలోభాగంగా ప్రాణాలు అర్పించిన ఉద్యమకారుల జ్ఞాపకార్థం నిర్మించిన అమరజ్యోతి స్మారకాన్ని సందీప్ కుమార్ మఖ్తల టీమ్ తో కలిసి కెనడా మంత్రి సందర్శించిన తర్వాత అమరవీరులకు నివాళులు అర్పించారు. ఆ తర్వాత హైదరాబాద్ నగరానికే తలమానికంగా నిలిచిన 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దర్శించుకున్నారు. దేశంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహం హైదరాబాద్ లో కొలువుదీరడం అద్భుతమని కొనియాడారు. అనంతరం నూతనంగా నిర్మించుకున్న సెక్రటేరియట్ నిర్మాణం చూసి మంత్రముగ్దులయ్యారు. ఒకేచోట అమరజ్యోతి, అంబేద్కర్ స్టాట్యూ, సెక్రటేరియట్ లాంటి నిర్మాణాలతో హైదరాబాద్ చాలా సర్వాంగసుందరంగా కనిపిస్తోందని కెనడా మంత్రి దీపక్ ఆనంద్ ప్రశంసల వర్షం కురిపించారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా. టీహబ్ , టీ వర్క్స్ లను సందర్శించనున్న కెనడా కార్మికశాఖ మంత్రి దీపక్ ఆనంద్. ఆదివారం టీహబ్ వేదికగా జరగనున్న ఐటీ బోనాల పండుగలో సతీసమేతంగా పాల్గొననున్నట్లు సందీప్ కుమార్ మఖ్తల తెలిపారు. తిరుపతి స్వామివారిని దర్శించుకోవడంతోపాటు.. ఐటీ రంగ ప్రతినిధులతో సమావేశం కానున్నారు. ఓంటారియో ప్రావిన్స్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న దీపక్ ఆనంద్.... హైదరాబాద్ లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సంతోషం వ్యక్తంచేశారు. అన్నిరంగాల్లో హైదరాబాద్ పురోగతి సాధించిందని కొనియాడారు. ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్లూటీఐటీసీ) చైర్మన్ సందీప్ కుమార్ మఖ్తల మాట్లాడుతూ, గతంలో తెలుగు రాష్ట్రాల్లో ఐటీ రంగ అభివృద్ధి కోసం పలు దేశాల పర్యటనలో భాగంగా కెనడాలో కార్మికశాఖ మంత్రి దీపక్ ఆనంద్ తో సమావేశమైనట్లు గుర్తుచేశారు. ఆ సమయంలో తెలుగు రాష్ట్రాల పర్యటనకు రావాల్సిందిగా కోరానని, తన ఆహ్వానం మన్నించి తెలుగురాష్ట్రాల పర్యటనకు వచ్చిన దీపక్ ఆనంద్ కు ఘనస్వాగతం పలికామన్నారు. సీఎం కేసీఆర్ పిలుపు మేరకు...విదేశీ ప్రతినిధులు ఎవరు వచ్చినా వారిని తొలుత అమరజ్యోతి, అంబేద్కర్ స్టాట్యూ, సెక్రటేరియట్ ల దర్శనానికి తీసుకెళ్లామన్నారు. తెలంగాణ ఉద్యమం ఎంతో ఉన్నతమైనదని దీపక్ ఆనంద్ కొనియాడారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ఐటీ రంగ అభివృద్ధి మేరకు తనవంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చినట్లు సందీప్ కుమార్ మఖ్తల్ తెలిపారు. కార్యక్రమంలో డబ్ల్యూటీఐటీసీ ప్రతినిధులు రాకేష్ గురుకొండ, శ్రీనివాస్ మర్రి, సాయి రాందాస్పల్లి, గోలి వర్షిత, ఆనంద్, దినేష్ పాల్గొన్నారు.



' పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'



నర్వ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జీ వెంకట్ రాం రెడ్డి డిమాండ్ చేశారు.పంచాయతీ కార్మికుల సమ్మె శనివారం పదో రోజుకు చేరింది.శనివారం నర్వ మండల కేంద్రము లోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సీపీఐ(ఎం) ,ఐఎఫ్ టియు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సంఘీబావం తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకట్ రాం రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య పనులు,పంచాయతీల్లో ఇతర అన్ని రకాల పనులూ చక్కబెట్టే కార్మికులకు రూ.8,500 వేతనం ఇస్తూ ప్రభుత్వం శ్రమదోపిడీ చేస్తోందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవిందరాజు, పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు రామచంద్రి, ఉపాధ్యక్షులు నరసింహులు గౌడ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు, వడ్ల రాములు, రుక్మొద్దీన్, నర్సోజి, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట టౌన్ : రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరిపి వెంటనే సమ్మె విరమింప చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ డిమాండ్ చేశారు. దామరగిద్ద మండల కేంద్రంలో జరుగుతున్న సమ్మెకు మద్దతు తెలిపారు.కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటప్ప, హనుమంతు రైతు సంగం మండల కార్యదర్శి నరసింహ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్ శ్రీనివాస్, కాశప్ప , గ్రామపంచాయతీ నాయకులు చంద్రప్ప, వెంకటప్ప,రాములు పాల్గొన్నారు.

నర్వ : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ కార్మికులు నిరవధిక సమ్మె కొనసాగించడం జరుగుతుంది.అందులో భాగంగా నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు మండల కేంద్రం లోని ఎంపీడీవో కార్యాలయం గేటు ముందు నిర్వహిస్తున్న ధర్నాలో మోకాళ్ళ మీద నిరసన చేశారు.కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు రామచంద్రి, ఉపాధ్యక్షులు నర్సింలు గౌడ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు రుక్మొద్దీన్, నర్సోజి, రాములు, చింటూ, శ్రీనివాసులు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ధరూరు :గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ వర్కర్లకు ధరూరు మండల కేంద్రంలో శిబిరాన్ని సీఐటీయూ నాయకులు మద్దతు సందర్శించి సంఘీభావం తెలిపారు.

నారాయణపేట టౌన్ : గ్రామపంచాయతీ కార్మికులకు శాపంగా మారిన జీవో నెంబర్ 51 రద్దుచేసి మల్టీపర్పస్ విధానానికి స్వస్తి చెప్పాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బాలరాం, పివైఎల్ రాష్ట్ర నాయకులు కాశీనాథ్ డిమాండ్ చేశారు.శనివారం నారాయణపేట మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ముందు జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరానికి ముఖ్య వక్తలుగా హాజరై మాట్లాడుతు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలోకి వెళ్లి 10 రోజులు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని విమర్శించారు.కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కాశీనాథ్ ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి నరసింహ మాట్లాడారు.సమ్మె శిబిరంలో 60 మంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

గట్టు : మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలోని 10వ రోజుకు కొనసాగుతుంది మద్దతుగా పిడిఎస్యూ జిల్లా అధ్యక్షులు హలీం పాషా మద్దతు తెలిపారు. కార్యక్రమములో వీరేష్ సాగర్ నాగరాజు, గోపాల్, స్వామి, బీమేష్, నర్సింహులు, మదన్న, శాంతిరాజు, తిమప్ప, వీరేష్, రంగన్న, నరసింహ, ప్రభాకర్,దావీదు, మాణిక్యమ్మ, సవరమ్మా రంగమ్మ, నాగేంద్రమ్మ, పాలుగోన్నారు

అలంపూర్ : గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో భాగంగా శనివారం అలంపూర్ మండల కేంద్రంలో పంచాయతీ కార్మికుల నల్లబ్యాడుదులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి నరసింహ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్ నెరవేర్చే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు జిపి కార్మికుల మండల ఉపాధ్యక్షులు ఎస్ హెచ్ మద్దిలేటి, సుధాకర్, ఈజెంద్ర, చిన్న నరసింహులు, ఏమెలమ్మ, లక్ష్మీదేవి, గిడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 10వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమ న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి

నవతెలంగాణ - నారాయణపేట టౌన్



డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని,స్త్రీ నిధి కింద కట్టిన వడ్డీ డబ్బులు తిరిగి మహిళల అకౌంట్లో జమ చేయాలని, అభయఅస్తం పథకాన్ని కొనసాగించి, కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కన్వీనర్ గోవిందమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, అంజి లయ్య గౌడ్ డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలను మోసం చేశారని అన్నారు. దామరగిద్ద మండలం కింద ఒక వెయ్యి 76 గ్రూపులకు చెందిన 11680 మంది మహిళలు స్త్రీ నిధి గ్రూప్ రుణాలు సంబంధించి ప్రభుత్వానికి కట్టిన వడ్డీ డబ్బులు దాదాపు 5 కోట్ల రూపాయలు మహిళల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. పొదుపు చేసుకున్న డబ్బులు 2017 నుండి ఇప్పటివరకు10 కోట్ల రూపాయలకు పైబడి ప్రభుత్వం దగ్గర ఉన్నాయని అన్నారు. పొదుపు డబ్బుల నుండి అయిన డబ్బులు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. మహిళలు కూలి పనులు చేసి జమ చేసుకున్న డబ్బులను ప్రభుత్వము పథకాన్ని ఎత్తివేసి మహిళలను మోసం చేసిందని అన్నారు. వెంటనే మహిళల డబ్బులు తిరిగి ఇచ్చి పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాహసిల్దార్ కు వివిధ డిమాండ్లతో వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మాజీ వైఎపీ మహేష్ కుమార్ గౌడ్,జములమ్మ,అమృతమ్మ, ఉసెంత, హన్మంతు, నర్సింహ, వెంకటప్ప,సాధు, తదితరులు, పాల్గొన్నారు.

దుర్గాభాయి దేశముఖ్ కు ఘన నివాళి



జోగులాంబ గద్వాల : జిల్లా కేంద్రము లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దుర్గాభాయి దేశముఖ్ 114 వ జయంతిని ఎస్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తెలుగు నాట పుట్టి భారత స్వాతంత్ర్య ఉద్యమం లో పాల్గొని స్త్రీ సాధికారత కోసం జీవితాన్ని అంకితం చేసి సామజిక సేవలో ప్రాణాలు విడిచిన ఆడ సింహం దుర్గాబాయి దేశముఖ్.స్త్రీ విద్యకోసం పోరాడి ,స్వాతంత్ర్య పోరాటానికి సమాంతరం గా అనేక మహిళా సంస్థలు ,సాంఘిక సంస్థలను ప్రారంభించి స్త్రీ ల అభ్యున్నతికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి దుర్గాభాయి.ఆంధ్ర మహిళా విశ్వవిద్యాలయాలలో మహిళ ల వసతి గృహం ఏర్పాటుకు మరియు రాష్ట్రమంతటా ఎన్నో కళాశాలలు ,వసతి గృహాలు ,నర్సింగ్ హోమ్ లు ,వృత్తివిద్యా కేంద్రాలను నెలకొల్పారు. దేశ స్వతంత్ర్య సంగ్రామం లో సగర్వంగా స్త్రీ జాతి భాగస్వామ్యాన్ని అందించిన అపర శక్తి శాలి దుర్గాబాయి. ఆడజాతి అభ్యున్నతికి అక్షరమే ఆయుధం అని భావించి స్త్రీ విద్య కోసం తపించిన అక్షరతేజం అని అన్నారు అలాగే మహోన్నత వ్యక్తుల భావితరాలు గుర్తుచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమం లో ఎస్ ఎస్యూఐ నాయకులు శ్రీరామ్,పరశురామ్ ,వినయ్ , కావ్య , విద్యా ,పుష్ప ,రాధా ,పావని విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లల ప్రగతి కోసమే పేరెంట్స్ టీచర్స్ సమావేశం

ఊట్కూర్ : మీ పిల్లల ప్రగతికి వేసిన తొలి అడుగే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ అని మండల విద్యాధికారి వెంకటయ్య అన్నారు శనివారం మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామంలోని ప్రాథమికున్నత పాఠశాలలోతల్లిదండ్రులు ఉపా ధ్యాయులు విద్యార్థులు వీరి మధ్య అవగాహన మెరుగుపరచడానికే ప్రతి నెల, మూడవ శనివారం తెలంగాణ విద్యాశాఖ ఆదేశానుసారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పిటియం) సమావేశము ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. కార్యకలాపాలు, అభ్యాసం, ప్రవర్తన గురించి ఏవైనా అభిప్రాయాలు, సమస్యలలు, సమాచారం, ప్రశంసలను స్వేచ్ఛగా పంచుకోవడానికి వీలుగా ఈ పిటిఎం సమావేశాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారధిగా చేసుకోవాలన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు లక్ష్మారెడ్డి ఎస్ఎంసి కమిటీ సభ్యులు నర్సింహులు, మక్బూల్ ఖాన్ ఉపాధ్యాయులు పద్మ సునీత వెంకటప్ప సుజాత సలాం లియాకత్, ఆంజనేయులు, శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులుపాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేయాలి

కృష్ణ : భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వినియోగించుకోవాలంటే ఆ గ్రామస్తులు మరో ఊరికి వెళ్లాల్సిందే, నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన కృష్ణా మండలంలోని ఖాన్ దొడ్డి గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. దాదాపు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న కున్సి గ్రామానికి వెళ్లి ఓటు వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు, గ్రామపంచాయతీగా ఉన్న అన్ని వసతులు కలిగిన తమ ఊరిలోనే పోలింగ్ స్టేషన్ను ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందారు, శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ అధికారి పరిశీలన చేశామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి అమర్నాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య గ్రామస్తులు ఉన్నారు.

ఉచితంగా కందులు పంపిణీ

నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని రైతు వేదిక భవనంలో శనివారం రైతులకు పి ఆర్ జి 176 రకం కందులన ఉచితంగా స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి వ్యవసాయ శాఖ ఏఈఓ కల్పన రైతులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఉచితంగా కందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోనివెన్నచర్ల గ్రామానికి చెందిన గడ్డి గోపుల ఎర్రమషన్న, అదేవిధంగానక్కలపల్లి గ్రామానికి చెందిన చింతకుంట సలేశ్వరం ఆకస్మికంగా మరణించారు. వీరి మరణ వార్తలు తెలిసిన ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వెంటనే స్పందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ వెన్న చర్ల గ్రామానికి చెందిన గడ్డి కోపుల ఎర్రమషన్న కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అలాగే నక్కపల్లి గ్రామానికి చెందిన చింతకుంట సలేశ్వరం కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయవలసిందిగా తెలుపగా ఆయన ఆదేశాల మేరకు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు దేవరపాగా బాలస్వామి మృతుల కుటుంబాల ఇండ్లకు వెళ్లి మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం కుటుంబాలకు చెరొక్క పదివేల రూపాయలమను మొత్తం కలిపి 20,000/- ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమం లో నక్కలపల్లి ఉప సర్పంచ్ మేకల మల్లేష్ గ్రామ పెద్దలు రవీందర్ రెడ్డి , బొల్లె ఈశ్వరయ్య,వెన్న చర్ల గ్రామ వార్డు నెంబర్ బై రాము, ముచ్చపోతు శంకర్,ప్రజలు, గ్రామ పెద్దలు ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ - కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ ప్రాంత అభివృద్ధికి. ఆకర్షితులై ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన తాళ్ల నరసింహాపురం గ్రామ తెలంగాణ ఉద్యమకారులు జూపల్లి వర్గీయులు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని నేడు కొల్లాపూర్ మండలం తాళ్ల నరసింహాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు.. జూపల్లి వర్గీయులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కొల్లాపూర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని. ఇచ్చిన మాట ప్రకారం ఈ గ్రామాన్ని గౌరవనీయులు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ గారి సహకారంతో ఈ గ్రామాన్ని మున్సిపాలిటీ నుంచి ప్రత్యేక జీవో ద్వారా తీసివేయడం జరిగింది.. ఇప్పటికే గ్రామానికి కోటి 50 లక్షల రూపాయలతో ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగింది. నేడు రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి నేతృత్వంలో మన ప్రాంతం అభివృద్ధి పథంలో దుసుకుపోతుందని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేస్తూ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు తాళ్ళ నరసింహపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు..గ్రామ ప్రజలు.. తదితరులు..పాల్గొన్నారు.

కళాకారులకు గుడిసెలు పీకేస్తే సహించం..

- సీపీఐ(ఎం) నాయకులు రేపల్లి దేవదాస్.



నవతెలంగాణ- ఉండవల్లి

కళాకారులకు కేటాయించిన గుడిసెలను పోలీసు బలగాలతో మోహరించి పీకేస్తే సహించేది లేదని సిపిఎం పార్టీ నాయకుడు రేపల్లి దేవదాసు అన్నారు. శనివారం అలంపూర్ చౌరస్తా లోని కళాకారులతో కలిసి తమ సమస్యలపై పోరాడుతామని ఉండవెల్లి మండల కేంద్రంలోని తహసీల్దారుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.2001 సంవత్సరంలో ప్రైవేటు వ్యక్తి ద్వారా రెండు ఎకరాలు 20 కుంటల తాలూకా రంగస్థల కళాకారులు కొనుగోలు చేసినారు. భూమిలో కళాకారులందరూ గుడిసెలు వేసుకున్న సందర్భంలో. ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అంటగట్టే ప్రయత్నంలో భాగంగా హౌసింగ్ కాలనీ పేరుతో దోపిడీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం తాలుకలోనే రంగస్థలం కళాకారులకు కేటాయించిన భూమిని ఇవ్వకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు సింగిరెడ్డి మద్దిలేటి వ్యవసాయ నీదన్న కళాకారుల పాల్గొన్నారు .

రేపు బొల్లారంలో సీపీఐ(ఎం) సభ్యుల శిక్షణ తరగతులు

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో సోమవారం రోజు గ్రామంలోని ఉన్నత పాఠశాల దగ్గర సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తల శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని సిపిఎం గ్రామ కార్యదర్శి బాల గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జాన్ వెస్లీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి, జబ్బర్, ఇతర నాయకులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు మండలంలోని సీపీఐ(ఎం) పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని శిక్షణా తరగతులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.